జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 5 | జులై | 2025 ◆ పేజీలు : 5



## టి ఎల్ యు డి పద్ధతిలో
# నాణ్యమైన బయోచారు తయారీ

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 4, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బయోచారు యూనిట్ ద్వారా సుజాతనగర్ మండలంలోని మేకలగడ్డ గ్రామంలో బయోచారు తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఈ ప్రయత్నంలో 30 కిలోల వేస్ట్ కట్టేముక్కలను చిన్న చిన్న ముక్కలుగా

మిగతా 2 లో...





## ఎస్.ఎల్.ఐ.ఎస్.
# భారం భద్రాద్రికి... ఫలాలు ఖమ్మానికి...

చాప్టర్ - 2

- రోళ్ళపాడు ప్రతిపాదనను అడ్డుకున్న తుమ్మల ..!?
- అటవీ భూములు పనులు ఆలస్యం అనే సాకుతో కొర్రి
- పథకం ప్రకారం ఖమ్మానికి తరలించిన నీళ్లు
- కృష్ణ, గోదావరి అనుసంధానం అంటూ గొప్పలు
- డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ కూడా లేకుండా పక్కా ప్రణాళిక
- భద్రాద్రి జిల్లా రైతాంగానికి మోసం చేస్తున్న ఉమ్మడి జిల్లా మంత్రులు

ఖమ్మానికి కృష్ణ బేసిన్ ద్వారా మూడు లక్షల ఎకరాలకు నీరందడంతో.. అదే స్థాయిలో భద్రాద్రి కి కూడా గోదావరి బేసిన్ ద్వారా సాగు, తాగు నీరు అందించడం. దీంతోపాటు అటు మహబూబబాద్.. ఇటు ఖమ్మానికి ఇక్కడ నుండి ఈ నీళ్లు చేరేలా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పేరుతో కేసిఆర్ ప్రభుత్వం 2016లో ప్రాజెక్ట్ కు ప్రాథమిక పనులు ప్రారంభం చేశారు. ఇందులో దుమ్ముగూడెం వద్ద ఎత్తిపోతల కట్టడం నిర్మించి అక్కడినుండి టేకులపల్లి ఇల్లందు నడుమన ఉన్న రోళ్ళపాడు దగ్గర బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ప్రతి పాదించారు. అయితే 2018 వచ్చేసరికి సీన్ మారిపోయింది.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## తుమ్మల తంత్రం

2 లో..

## సింగరేణి మైనింగ్..
# పర్యావరణహితమే




పర్యావరణానికి, ప్రజలకు మేలు కలిగేలా సింగరేణి మైనింగ్

- భూగర్భ జలాల పెంపుదలకు 'నీటి బిందువు-జలసింధువు'
- ఓసీ గనుల సమీప భూములకు సాగునీరు సరఫరా
- మూతపడిన గనుల భవంతులలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు
- భూగర్భజలాలను పెంచుతున్న భారీ ఓసీ గనుల నీటి సంపులు
- ప్రతీ సమీప గ్రామంలో మెడికల్ క్యాంపులు, ఉపాధి హామీ పథకాలు
- పకడ్బందీగా గనుల మూసివేత పథకాల అమలు
- అంతర్జాతీయ మైనింగ్ సదస్సులో సింగరేణి చర్యలను వివరించిన సీఎండీ ఎన్. బలరామ్

2 లో...

## ఫ్లైయాస్ బ్రిక్స్ ఫ్యాక్టరీ
# యాజమాన్యం నిర్లక్ష్యం

- రహదారిపై ప్రయాణికుల ఇబ్బందులు
- సంబంధిత అధికారులు ఎక్కడ.?
- మనుషుల ప్రాణాలు పోతున్న లెక్క లేదా.?



**పాల్వంచ (రూరల్), జులై 4, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని కేటీపీఎస్, పాండు రంగాపురం,సూరారం గ్రామాలకు వెళ్ళు ప్రధాన రహదారి వెంబటి ఫ్లైయాస్ బ్రిక్స్ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్న యాజమాన్యులు విపరీతమైన దుబ్బ లేవడంతో ఆ రహదారి వెంబటి ప్రయాణించి ప్రయాణికులు విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆ దుబ్బ వల్ల రోగాల బారిన పడుతున్నామని

మిగతా 2 లో...

# టి ఎల్ యు డి పద్ధతిలో నాణ్యమైన బయోచారు తయారీ



(మొదటి పేజీ తరువాయి...) చేసి మండించడం ద్వారా 10 కిలోల నాణ్యమైన బయోచారు తయారు చేశారు, ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ బయోచారును ఆవుపంచకం (ఆవుపేడ మొదలైనవి)తో కలిపి కొన్ని రోజులు నిల్వ ఉంచి ఆరబెట్టి, పొడిగా చేసి పంటలకు ఎరువుగా ఉపయోగించాలని సూచించారు. డివిజన్లోని రైతువేదికల ద్వారా బయోచారు తయారీ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.గ్రామాల్లో విరివిగా లభించే సర్కారు బొమ్మ చెట్టు కొమ్మలు, రహదారులు ,కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను ఉపయోగించి తక్కువ ఆక్సిజన్ లో టి ఎన్ య, టాప్ లిఫ్ట్ అప్ డ్రాఫ్ట్ పద్ధతిలో బయోచారు తయారు చేయాలని సూచించారు. అలాగే, స్వయం సహాయక సంఘాలు బయోచారు తయారు చేసి, విక్రయించడం ద్వారా లాభం పొందాలని తెలిపారు. బయోచారు తయారీ సమయంలో ఉత్పన్నమయ్యే వేడిని ఎలా ఉపయోగించుకోవచ్చో, బయోచారు తయారీ విధానాన్ని మరింత తక్కువ ఖర్చుతో, సులభతరంగా రైతులు ఉపయోగించుకునేలా రూపొందించడానికి వివిధ పద్ధతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఆర్డిఏ పిడి, ఎంపీడీవో సుజాతనగర్ తహసీల్దార్ ఈసి రాజ ఏ డి ఏ (టెక్నికల్), వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైయాస్ బ్రిక్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి...)

బాధితులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.ఈ రోగాలు క్యాన్సర్, అంతు పట్టని వ్యాధులు సోకుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. పైసలు యాజమాన్యులకు, రోగాలు ఆ రహదారిపై ప్రయాణించే బాధితులకు,ప్రయాణికులా అని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు ఎక్కడున్నారు. వారికి కనిపించడం లేదా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఎందుకు పట్టించుకోవట్లేదు వారి దగ్గర వీరు ఏమన్నా ఆమ్యామ్యాలు పుచ్చుకుంటున్నారా.? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. రహదారిపై వచ్చే వాహనాలు కనిపించకుండా బూడిద విపరీతంగా పైకి లేవడం వలన ఏ వాహనం అవుపడగా యాక్సిడెంట్లకు కారణమవుతున్నాయని వారి వల్ల కొన్ని కుటుంబాలు అనాధలు అవుతున్నాయి.బిక్స్ ఫ్యాక్టరీ కి కేటీపీఎస్ నుంచి బూడిదే ట్రాక్టర్లల ద్వారా తరలించగా.బ్రిక్స్ ఫ్యాక్టరీ ఓనర్ నిర్లక్ష్యమా లేదా ట్రాక్టర్ డ్రైవర్ల నిర్లక్ష్యమా సరైన జాగ్రత్త సూచించకపోవడం ట్రాక్టర్ ట్రాలీ కి తారుపాలు కట్టకుండా బూడిద తరలించరు,బూడిద రోడ్డుపై పడిపోవడం ఆనవాతిగా మారిందని వారు ఆరోపిస్తున్నారు. హాస్పటల్ పాలై వారి నిండు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు అని బాధితులు ఆరోపిస్తున్నారు. మనసులో ప్రాణాలంటే లెక్క లేదా ప్రశ్నిస్తున్నారు. అందుకే అధికారులు త్వరగా స్పందించి ఫ్లైయాస్ బ్రిక్స్ యాజమాన్యం ల పై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఈ బూడిద వల్ల ప్రయాణికులు విముక్తి కలిగించాలని బాధితులు కోరుకుంటున్నారు.

# ఎస్ ఎల్ ఐఎస్ భారం భద్రాద్రికి.. ఫలాలు ఖమ్మానికి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 4, (ప్రజా జ్యోతి):** ఖమ్మానికి కృష్ణబేసిన్ ద్వారా మూడు లక్షల ఎకరాలకు నీరందడంతో.. అదే స్థాయిలో భద్రాద్రి కి కూడా గోదావరి బేసిన్ ద్వారా సాగు, తాగు నీరు అందించడం. దీంతోపాటు అటు మహబూబాబాద్.. ఇటు ఖమ్మానికి ఇక్కడ నుండి ఈ నీళ్లు చేరేలా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పేరుతో కేసిఆర్ ప్రభుత్వం 2016లో ప్రాజెక్ట్ కు ప్రాథమిక పనులు ప్రారంభం చేశారు. ఇందులో దుమ్ముగూడెం వద్ద ఎత్తిపోతల కట్టడం నిర్మించి అక్కడినుండి టేకులపల్లి ఇల్లందు నడుమన ఉన్న రోళ్ళపాడు దగ్గర బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ప్రతిపాదించారు. అయితే 2018 వచ్చేసరికి సీన్ మారిపోయింది. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, తదుపరిగా ఖమ్మం జిల్లాలకు గోదావరి జలాలను అందించే ఫేజ్–1 డిజైన్ పక్కకు పోయి.., నేరుగా ఖమ్మం జిల్లాలోని సాగర్ ఆయకట్టుకు తరలించే పనులు తెరమీదకు వచ్చాయి. అయితే ఇందులో ప్రధానంగా తుమ్మల తంత్రం బాగా పనిచేసినట్టు తెలుస్తోంది . ఆ సమయం లో కేసిఆర్ మంత్రి వర్గంలో శిశు సంక్షేమం , ఆర్ అండ్ బి శాఖలకు బాధ్యత వహిస్తున్న ఈయన ఆ నీటిని ఎలాగైనా అశ్వారావు పేట సతుపల్లి మీదుగా ఖమ్మం తరలించాలని కంకణం కట్టుకున్నారు. గోదావరి బేసిన్ నీటిని కృష్ణ బేసిన్ లో కలపి భద్రాద్రిని పూర్తిగా ఎండకట్టి.. ఖమ్మానికి సస్యశ్యామలం చెయ్యాలని పూనుకున్నారు. ఇదే తడువుగా తన రాజకీయ అనుభవాన్ని రంగరించి పథకం ప్రకారం ప్రణాళిక రూపొందించారు. ఇక అక్కడనుండి మొదలు సీతారామ పంప్ హౌజ్ లు, మెయిన్ కెనాల్ నిర్మాణ ప నులు ఖమ్మం దిశ గానే కొనసాగాయి. మధ్యలో కొంత రాజకీయ విరామం తీసుకొని తిరిగి కాంగ్రెస్ తీర్థం పుచుకొని ఆ పార్టీ అధికారంలోకి రాగానే గోదావరి – కృష్ణా జలాల అనుసంధానం అనే పేరుతో మొద టి ప్రాధాన్యంగా ఏన్కూరు రాజీవ్ లింక్ కెనాల్ పై దృష్టి పెట్టి ఆగ మేఘాల పై ఆ పనిని పూర్తి చేశారు.

### అటవీ భూమి అనే సాకుతో ..

సీతారామ ప్రాజెక్టు మొదటి ప్రణాళిక ప్రకారం దుమ్ముగూడెం నుండి కిన్నెరసాని వయా అనిశెట్టిపల్లి, రోళ్ళపాడు వద్ద బ్యాలెన్స్ రిజర్వాయర్ ను నిర్మించి అక్కడనుండి జిల్లాలోని సత్తుపల్లి, అశ్వరావుపేట ప్రాంతాలతో పాటు.. మరోవైపు మహబూబాబాద్ , ఖమ్మం లకు పలు పంప్ హౌజ్ ల ద్వారా నీరాందించాలన్నదే లక్ష్యంగా ఉండేది. జిల్లాలోనే ఇల్లందు ఎత్తైన ప్రాంతం కాబట్టి అక్కడి వరకు భాహుబలి మోటార్ల తో నీరు చేర్చగలిగితే.. అక్కడనుండి గ్రావిటీ కెనాల్ ద్వారా జిల్లాలోని మిగిలిన ప్రాంతాలకు సరఫరా అందించవచ్చని అప్పటి అధికారులు ఓ నిర్ణయానికి వచ్చారు. ఈ ప్రతిపాదన ప్రకారం భద్రాద్రి జిల్లాలోని సుమారు మూడు లక్షల ఎకరాలకు పుష్కలమైన సాగునీరు..మరో లక్ష ఎకరాల స్థిరీకరణ, చిన్న, పేద తరహా చెరువులలో జలకలకు అవకాశం ఉండేది. దీంతోపాటు అటు మహబూబాబాద్ జిల్లాకు, ఇటు ఖమ్మం పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు స్థిరీకరణ మార్గం ఏర్పడేది. అయితే ఖమ్మానికి మించి.. భద్రాద్రి జిల్లా అభివృద్ధి, పంట పొలాల పచ్చదనం జీర్ణించుకోలేని మంత్రి తన మంత్రదండాన్ని ఉపయోగించాడు. కిన్నెరసాని, టేకులపల్లి, రోళ్ళ పాడు, ఇల్లందు అన్ని అభయ అరణ్యంలోని ప్రాంతాలని ఆ దిశగా పనులు ప్రారంభిస్తే త్వరతగతిన అనుమతులు రాక ప్రాజెక్టు జాప్యం జరుగుతుందని ఓ వాదనను తెరపైకి తెచ్చారు. దీంతో ఈ ప్రతిపాదన అటకెక్కింది. వేణు వెంటనే మరో ప్రణాళిక తెరపైకి వచ్చింది. ఆ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశం గోదావరి , కృష్ణ అనుసంధానం.. వైరా, పాలేరు రిజర్వాయర్ లకు సాగర్ నీళ్లు అంధక పోయిన గోదావరి నీళ్లతో నింపుకొని ఖమ్మంలో సుమారు 4 లక్షల ఎకరాలకు ఎల్లవేళలా సాగునీరు అందివ్వడం. అందులో భాగంగా మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, పాల్వంచ, కొత్తగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు మీదుగా ఏన్కూరు లింక్ కెనాల్ కు తరలించి వైరా రిజర్వాయర్ ను నింపేందుకు, అలాగే కామేపల్లి, కారేపల్లి, గార్ల, డోర్నకల్, తిరుమలాయపాలెం మీదుగా పాలేరు రిజర్వాయర్ ను నింపేందుకు పనులు జోరందుకున్నాయి. ఈ రెండు రిజర్వాయర్ లు కృష్ణా బేసిన్ పరిధిలో ఉంటాయి. ఏన్కూరు లింక్ కెనాల్ తో వైరా ఆయకట్టు స్థిరీకరణకు మార్గం ఏర్పడింది. అలాగే పాలేరు రిజర్వాయర్ కు గోదావరి జలాలను తరలించే కాలువ పనులను, సత్తుపల్లి ట్రంక్ మెయిన్ కాలువ పనులను వడివడిగా పూర్తి చేయిస్తున్నారు. ఇవి పూర్తయితే సంపూర్ణంగా సాగర్ ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. తద్వారా సాగర్ నుంచి కృష్ణా జలాలు విడుదల కాకున్నా, సీతారామ ద్వారా గోదావరి జలాలను తరలించి పంటలను సాగు చేసుకోవచ్చు. దీనికోసం అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు, ములకలపల్లి మండలం పూసుగూడెం, కమలాపురం వద్ద వరుసగా పంప్ హౌజ్ లను ఏర్పాటుచేశారు.

### డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ఏవి ..

తుమ్మల తంత్రం ప్రకారం మెయిన్ కెనాల్ ను రోళ్లపాడు వైపు కాకుండా, పాలేరు లింక్ కెనాల్ వైపు తీసుకువెళ్లారు. దీంతో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా బీడు భూములకు చుక్క నీరు అందకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. రోళ్లపాడు వైపు అటవీశాఖ భూములు, గుట్టలు, కొండలు ఉన్నాయని, ప నులు జాప్యం అవుతాయ నే సాకుతో... కాలువ తవ్వకం, పంప్ హౌజ్ ల నిర్మాణ పనులను ఉపేక్షించారు. అయితే దుమ్ముగూడెం నుంచి గోదావరి జలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 104 కి.మీ. పొడవైన మెయిన్ కెనాల్ ద్వారా ప్రవహించి ఏన్కూరు లింక్ కెనాల్ లో కలుస్తున్నాయి. మెయిన్ కాలువ కోసం ప్రభుత్వం వేలాది ఎకరాలను జిల్లా రైతుల నుంచి సేకరించింది. భద్రాద్రి భూముల గుండా గోదావరి జలాలను తరలిస్తూ.. ఇక్కడి రైతులకు చుక్కనీరు ఇవ్వకపోవడం సహజ న్యాయానికి విరుద్ధం కాదా.. అని భద్రాద్రి జిల్లా రైతాంగం ప్రశ్నిస్తోంది. ప్రాజెక్టుపై ఇప్ప టివ ర కు ఖ ర్చు చేసిన రూ. వేల కోట్ల తో ఎవ రికి మేలు జ రిగింద ని వారు నిల దీస్తున్నారు. భ ద్రాద్రి జిల్లా భీడు భూములు తెలంగాణ లో భాగం కాదా.. అని వారు ప్ర శ్నిస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో 104 కి.మీ. ప్రవహిస్తున్న సీతారామ కెనాల్ కు అనుబంధంగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మిస్తే ఈ ప్రాంతంలో వేలాది ఎకరాలు సస్యశ్యామలం అవుతాయి. కానీ, వాటిని పట్టించుకోకుండా ఖమ్మం జిల్లాలోని సాగర్ ఆయకట్టును స్థిరీకరించడానికే ఖ మ్మం జిల్లాకు చెందిన అప్పటి , ఇప్పటి మంత్రులు వెంపర్లాడటం సమర్థనీయం కాదు. ఆ మంత్రుల ఉద్దేషపూర్వకమైన చర్యల వల్ల భద్రాద్రి జిల్లా రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతోంది . భద్రాద్రి జిల్లాలో బలమైన రాజకీయ నాయకత్వం లేకపోవడం ఈ సమస్యకు ప్రధాన కారణం. కేసీఆర్ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్లలో భద్రాద్రి, మహబూబాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు... సీతారామ ప్రాజెక్టు విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ మిన్నకుండిపోయారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు సైతం మౌన పోరాటం చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రుల తిరు వల్ల భద్రాద్రి, మహబూబాబాద్ ప్రాంత రైతాంగం.. తలాపున 80 కి.మీ ప్రవహిస్తున్న గోదావరి చూస్తూ బాధపడక తప్పదు. భద్రాద్రి జిల్లాలో ఏ ఒక్క మంత్రి లేకపోవడం, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఖమ్మానికి సంబంధించిన ముగ్గురు మంత్రులే ప్రాతినిధ్యం వహించడం తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి ఏ మేరా నష్టం జరుగుతుందో.. అక్కడి ఆయకట్టు స్థిరీకరణకు కోట్ల రూపాయలు ఎలా గలగల పారుతున్నాయో.. భద్రాద్రి జిల్లాకు ఏమేరా మోసం చేస్తున్నారో.. తదుపరి సంచికలో

# సింగరేణి మైనింగ్.. పర్యావరణహితమే

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 4, (ప్రజా జ్యోతి) :**సింగరేణి సంస్థ తన బొగ్గు తవ్వకాలను పర్యావరణానికి నష్టం కలగకుండా, సమీప ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా నిర్వహిస్తోందని, సంస్థ అభివృద్ధితో పాటు స్థానిక ప్రజల, సమీప ప్రాంతాల అభివృద్ధికి కూడా పెద్దపీట వేస్తోందని సింగరేణి సంస్థ చైర్మెన్ ఎన్. బలరామ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉత్తమ మైన్ క్లోజర్ పద్ధతుల ద్వారా పర్యావరణహిత, బాధ్యతాయుత మైనింగ్ అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన సింగరేణి తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ అవలంబిస్తున్న విధానాలను వివరించారు. సింగరేణి సంస్థ పర్యావరణకు హాని కల్పించని సర్ఫేస్ మైనర్, ఇన్ పిట్ క్రషర్, డ్రాగ్ లైన్, కంటిన్యూయస్ మైనర్, లాంగ్ వాల్ వంటి మైనింగ్ టెక్నాలజీలని వినియోగిస్తుందని, నిబంధనల ప్రకారం మొక్కలు నాటుతూ వనాలుగా పెంచుతోందన్నారు. ఇప్పటికే 7 కోట్ల 76 లక్షల మొక్కలను నాటడం జరిగిందని వివరించారు. బొగ్గు గనుల ప్రారంభం నుండి మూసివేత వరకు, ఆ తదుపరి కూడా మైన్ క్లోజర్ ప్రణాళికలను నిబంధనల ప్రకారం తు.చ తప్పకుండా అమలు జరుపుతున్నామని.. ఇది యథాస్థితి పర్యావరణ పరిస్థితులకు, సమీప గ్రామాల అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక చొరవ చూపిస్తుందన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ నుంచి వచ్చే సుమారు 1,205 లక్షల కిలో లీటర్ల నీటిలో కంపెనీ అవసరాలు పోగా మిగిలిన 820 లక్షల కిలో లీటర్ల నీటిని స్థానిక ప్రజల అవసరాల కోసం వినియోగించడం జరుగుతుందని, వీటిలో 465 లక్షల కిలో లీటర్ల నీటిని సమీపంలోని చెరువులు, కుంటలలోకి పంపించడం జరుగుతుందని మిగిలిన 330 లక్షల కిలో లీటర్ల నీటితో స్థానికులు తమ పంట పొలాలను సాగు చేస్తున్నారని తెలిపారు. మొత్తం మీద సింగరేణి సంస్థ అందించే నీటితో 13,625 ఎకరాలలో సేద్యం జరుగుతుందన్నారు. అలాగే భూగర్భ జలాల పెంపుదల కోసం 'నీటి బిందువు-జల సింధువు' అనే కార్యక్రమాన్ని చేపట్టి 62 కొత్త చెరువులను నిర్మించడం జరిగిందని, 45 పాత చెరువుల్లో పూడిక తొలగింపు చేపట్టామన్నారు. సమీప గ్రామాల నిరుద్యోగ యువతకు, మహిళలకు అనేక రకాల ఉపాధి అవకాశ శిక్షణలు ఉచితంగా అందించడం జరుగుతుందని, అలాగే ప్రతీ నెల సమీప గ్రామాల్లో ఉచిత మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సింగరేణిలోని ఖాళీ ప్రదేశాల్లో ఇప్పటికే 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, రెండవ దశ ప్లాంట్లు పూర్తయిన తర్వాత సింగరేణి సంస్థ నెట్ జీరో కార్బన్ ఎమిషన్ కంపెనీగా గుర్తింపు పొందనున్నదని పేర్కొన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంప్ ల మీద కూడా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి– 1 ఓపెన్ కాస్ట్ మూసివేసిన తర్వాత చేపట్టిన పర్యావరణ చర్యలపై ఒక లఘు డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ప్రదర్శించారు. సింగరేణితో పాటు కోల్ ఇండియా నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ , టాటా స్టీల్ కంపెనీ, వేదాంత, హిందాల్కో, ఎన్ఎండిసి వంటి ఇతర సంస్థలు, కొన్ని విదేశీ సంస్థలు తాము చేపడుతున్న మైన్ క్లోజర్ ప్లాన్ లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సదస్సులో చైర్మన్ తో పాటు సింగరేణి తరపున డైరెక్టర్ ఈ అండ్ ఎం.డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 4, ప్రజా జ్యోతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్న హయాంలో ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్గా అనేక మంత్రి పదవులు చేపట్టిన దివంగత కొనిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలను కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు, , ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, కర్షక నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యత, విషయ స్పష్టతతో ఏ పనినైనా నిబద్ధతతో చేసి తెలుగుజాతి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి కొణిజేటి రోశయ్య అని కొనియాడారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం పాటు ఆర్థిక మంత్రిగా పనిచేసి బడ్జెట్ కూర్పులో ఘనపాటిగా పేరుందిన మహా నాయకుడు కొణిజేటి రోశయ్య అని , ఆయన 1933వ సంవత్సరం జూలై 4న గుంటూరు జిల్లా వేమూరు గ్రామం లో ఆదెమ్మ, సుబ్బయ్య దంపతులకు జన్మించారని, గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్ ,వాణిజ్య శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశారని, ఆంధ్ర ఉద్యమంతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, 1968 నుండి 1980 సంవత్సరం వరకు శాసనమండలి సభ్యులుగా ఎన్నికయ్యారని, తొలిసారి గా మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో రోడ్లు వనాలు, రవాణా శాఖ మంత్రిగా పనిచేసి ఆ తర్వాత అనేక ముఖ్యమంత్రుల మంత్రి వర్గాలలో పలు కీలకమైన శాఖలు నిర్వహించడంతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలిలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఉన్న రోశయ్య 2009 సెప్టెంబర్ 3 నుండి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు, 2011 ఆగస్టు 31న రోశయ్య తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారని, 2016 ఆగస్టు 30 వరకు తమిళనాడు గవర్నర్ గా తన సేవలు అందించారని, రోశయ్య అనే వర్గాల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, బీసీ వెల్ఫేర్. ఇందిరా, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 4, ప్రజా జ్యోతి:**తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు, శుక్రవారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన మహనీయుడు కొమురయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని , దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు, వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని ,తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ అధికారిని ఇంది ర, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, కురుమ సంఘ సభ్యులు దూడల బుచ్చయ్య, లింగయ్య, రవికుమార్, చంద్రశేఖర్, దూడల కిరణ్, సుంక ప్రవీణ్, కోటిలింగం, సంపత్ కుమార్, కే రవి మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**ఇల్లందు, జులై 4, ప్రజాజ్యోతి:**ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ తమిళనాడు, కర్నాటక గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక జియం కార్యాలయంలో ఏరియా జియం వీసం కృష్ణయ్య రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య గుంటూరు జిల్లా వేమూరులో జన్మించారన్నారు. రోశయ్య గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రుడయ్యాడని, ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి రావడం జరిగిందని పేర్కొన్నారు. కొణిజేటి రోశయ్య 1968, 1974, 1980లలో శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారని, 2009 సెప్టెంబరు 3 నుండి 2010 నవంబరు 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారని, అలాగే ఆర్థిక మంత్రిగా అనేక సంవత్సరాలు పనిచేశారన్నారు. 2009-10 బడ్జెట్ తో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డీజియం (పర్సనల్) ఎ. తుకారాం, క్వాలిటీ మేనేజర్ రామదాసు, జేకే ఓసి మేనేజర్ పులి పుర్ణచందర్, ఆధికారుల సంఘం నేత చిన్నయ్య, ప్రతినిధ్య సంఘ నేత యాదగిరి, ఆధికారులు ఎన్. సతీష్, దేవేందర్ నాయక్, నాగేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ చేతుల్లో మోడీ కీలుబొమ్మ



**ఇల్లందు, జులై 4, ప్రజాజ్యోతి:** కార్పొరేట్ చేతుల్లో మోడీ కీలుబొమ్మగా తయారయ్యారని అఖిలపక్ష జేఏసీ నాయకులు విమర్శించారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం పాత బస్టాండ్ సెంటర్ నుండి జెకె కాలనీ, అంబజార్, కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లకు కుదించి కార్మిక చట్టాలను కాల రాస్తుందన్నారు. కార్మిక చట్టాలలోని 1926 ట్రేడ్ యూనియన్ యాక్ట్ ను రద్దు చేయడానికి, 1946 స్టాండింగ్ ఆర్డర్ చట్టాన్ని రద్దు చేయాలని వీటి స్థానంలో ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తీసుకురావడం కోసం, నేషనల్ కోల్ మైన్స్ మ్యానిటేషన్ తీసుకురావడం మూలాన కోల్ ఇండియా వ్యాప్తంగా 168 బొగ్గు గనులు ప్రైవేటు పరం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం సింగరేణిలో పది బొగ్గు బ్లాకులను ప్రైవేటు వారికి అప్పజెప్పడం జరిగిందని పేర్కొన్నారు. 1957 యంయం డిఆర్ఐ యాక్ట్ ను పరిగణలోనికి తీసుకొని బొగ్గు బ్లాకులను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు సారంగపాణి, టియుసిఐ రాష్ట్ర నాయకుడు యాకూబ్ షావలి, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు రామ్ సింగ్, ఏఐటియుసి ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బంధం నాగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, సిపిఎం నాయకులు ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, ఐఎఫ్టియు నాయకులు ఎండి రాసుద్దీన్, తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్, టియుసిఐ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రగతికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దోవాదపడాలి

- మండల విద్యాశాఖ అధికారి టీ.రమ



**భద్రాచలం టౌన్, జులై 4 (ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,మండల విద్యాశాఖ అధికారి సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతులను, ఉపాధ్యాయుల బోధనను గమనించి అనంతరం ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల పనితీరు సంతృప్తికరంగా ఉందని సామర్థ్యాల సాధనలో వెనుకబడిన పిల్లల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషిచేసి విద్యార్థుల ప్రగతికి బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన తప్పనిసరి



**ఇల్లందు, జులై 4, ప్రజాజ్యోతి :**వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని రొంపేడు ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డా. కవిత అన్నారు. శుక్రవారం రొంపేడు ఆశ్రమ బాలికల హైస్కూల్ లో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాజు, పిహెచ్ఎస్ చంద్రకళ, సిబ్బంది రాధా, సరస్వతి, అనిల్, లాల్ సింగ్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**ఇల్లందు, జులై 4, ప్రజాజ్యోతి:** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ తమిళనాడు, కర్ణాటక గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలను ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 18వ వార్డు పరిధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంతరం ఆర్యవైశ్య మహాసభ పట్టణ, మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణలు మాట్లాడుతూ రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక ప్రజాసేవా కార్యక్రమాలను అమలు చేసి రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డారన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మహాసభ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త డోకుపర్తి అంజయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, ఆర్యవైశ్యులు అను, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్ కుమార్, యెలుగూరి మధుబాబు, బోనగిరి రవికిరణ్, నాగరాజు, జొన్నల ఉపేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎంఎస్బి వై పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- ఏటీఎం రామ్ కుమార్




**ఆళ్ళపల్లి.జులై4.ప్రజాజ్యోతి:** ఆళ్ళపల్లి మండల పరిధి మర్కోడు పంచాయతీలో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ఏటీఎం మాట్లాడుతూ.ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన అనేది ప్రమాదాల కారణంగా మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు ఆర్థిక సహాయాన్ని అందించే ఒక ప్రభుత్వ పథకమని మండల పేదరిక నిర్మూలన అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రామ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ పథకాన్ని వినియోగించుకోవడానికి, ఏదైనా బ్యాంకులో పొదుపు ఖాతాను కలిగి ఉండి, 18 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని వివరించారు.పీఎంఎస్బీవై గురించి మరిన్ని వివరాలు తెలియజేశారు. **ప్రీమియం:** ఈ పథకం యొక్క వార్షిక ప్రీమియం కేవలం20 రూపాయలకు మాత్రమేప్రమాదం కారణంగా మరణం లేదా పూర్తి వైకల్యం సంభవించినట్లయితే, మీకు రూ. 2 లక్షల వరకు కవరేజీ లభిస్తుంది. పాక్షిక వైకల్యం విషయంలో ఒక లక్ష వరకు కవరేజీ లభిస్తుంది. ఈ పథకంలో చేరడానికి18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు, ఎవరైనా బ్యాంకులో పొదుపు ఖాతాను కలిగి ఉంటే, అర్హులని తెలిపారు.ఈ పథకం గురించి మరింత తెలుసుకోవడానికి, మీరు మీ బ్యాంకును సంప్రదించవచ్చు లేదా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ( పీఎం ఎస్బి వై )పథకాన్నిమీరు ఏదైనా బ్యాంకులో పొదుపు ఖాతాను కలిగి ఉండాలి.మీ బ్యాంకు శాఖకు వెళ్లి,( పీఎం ఎస్బి వై )పథకం కోసం దరఖాస్తు ఫారమ్ పొందండి.ఫారమ్ నింపి, అవసరమైన పత్రాలను జత చేసి, బ్యాంకులో సమర్పించండి.మీరు మీ ఖాతా నుండి సంవత్సరానికి రూ. 20 ప్రీమియం చెల్లిం చాలి.పథకం యొక్క నిబంధ నలు మరియు షరతులను జాగ్రత్తగా చదవాలి అన్నా రు (పీఎంఎస్బి వై) పథకం యొక్క ప్రయోజనాలు చేరిన 45 రోజుల తర్వాత మాత్ర మే క్లెయిమ్ చేయడానికి అర్హులు అవుతారని. పథకం యొక్క తదితర వివరాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో సీసీ పెద్దలయ్య, వీఓఏ దొడ్డి రాము, బొమ్మల నాగేశ్వరరావు, కొమరం ఝాన్సీ, వగలబోయిన సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు




**భద్రాచలం, జూలై 4,ప్రజాజ్యోతి :** నిరుద్యోగ జేఏసీ ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఛలో హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడిలో భాగంగా భద్రాచలం పోలీసులు ముందస్తుగా బీఆర్ఎస్విద్యార్థి విభజన విభాగం నాయకులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు.ఆందోళన చేస్తారని ముందస్తుగా బీఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు కీసరి యువరాజు,నాయకులు షేక్ రోహిప్పాషా, మేడి రవికుమార్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## మహిళ అదృశ్యం.. కేసు నమోదు

**టేకులపల్లి,జూలై04, ప్రజాజ్యోతి :** మహిళ అదృశ్యమైన సంఘటన టేకులపల్లి మండలంలోని లక్ష్మీపురం జరిగింది.ఎస్సై అలకుంట రాజేందర్ తెలిపిన వివరాల మేరకు టేకులపల్లి మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన జాటోత్ మోతీలాల్ భార్య కీర్తి వివాహిత గత వారం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్కి వెళ్ళి వస్తానని రాలేదు. జాటోత్ మోతీలాల్కు ఇల్లందుకు చెందిన కీర్తికి 9 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక అబ్బాయి, అమ్మాయి ఉన్నారు.గత వారం జూన్ 27న ఖమ్మం హాస్పిటల్కి వెళ్ళి వస్తానని చెప్పి రాలేదు. భార్త జాటోత్ మోతీలాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టేకులపల్లి ఎస్ఐ ఏ.రాజేందర్ తెలిపారు.

# రేగళ్ల గ్రామంలో మహిళల కోసం ఉచిత ఆరోగ్య శిబిరం

- వికాస తరంగణి ఆధ్వర్యంలో ఆరోగ్య చైతన్యం
- ముఖ్య అతిథిగా ఎస్పీ రోహిత్ రాజ్ హాజరు





**లక్ష్మీదేవిపల్లి, జులై 04, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలో వికాస తరంగణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మహిళా ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా పోలీసు అధికారి ఎస్పీ రోహిత్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్పీ రోహిత్ రాజ్ , గ్రామీణ ప్రాంతాలలో నివసించే మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. చాలా వ్యాధులు మొదటి దశలోనే కనిపించవు, లక్షణాలు చివరిదశలో బయటపడతాయి. అందుకే ప్రతి ఆరు నెలలకు స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవడం అవసరం అని సూచించారు.బ్రెస్ట్ కాన్సర్ లాంటి వ్యాధులకు గ్రామాల్లో అవగాహన చాలా తక్కువగా ఉందని, శారీరక చురుకుదనం, మంచి ఆహారం, ఉదయపు వాకింగ్ వంటివి ఆరోగ్యాన్ని కాపాడతాయని తెలిపారు. ఇలాంటి శిబిరాలు గ్రామస్తులు పూర్తిగా ఉపయోగించుకోవాలి, అని ఆయన అన్నారు. అనంతరం ఆయన పర్యావరణ పరిరక్షణలో భా గంగా పూల మొక్కను నాటారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించిన వికాస తరంగణి కొత్తగూడెం శాఖ కోఆర్డినేటర్ గుంటూరి రమా దేవికి ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ , సింగ రేణి కాలరీస్ డీజీఎం , సోమరాజుల రాజబాబు, లగడపాటి రమేష్, వనపర్తి వెంకటేశ్వర్లు, దేవరగట్ల ప్రసాద్, తేలూరి నరసింహారావు, అలాగే వికాస తరంగణి కొత్తగూడెం సభ్యులు పాల్గొన్నారు. రేగళ్ల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన కళాఖండాల బ్యానర్లు ఏర్పాటు : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్





**భద్రాచలం ,జూలై 4,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం పర్యాటకులు, శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల ఆదరణతో దిగ్విజయంగా నడుస్తున్నదని మరింత ప్రాచుర్యం లోకి తేవడానికి సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన కళాఖండాల బ్యానర్లు రూపొందిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ట్రైబల్ మ్యూజియంనకు భక్తులు మరియు పర్యాటకులు సులువుగా అడ్రస్ తెలుసుకుని మ్యూజియంను సందర్శించడానికి భద్రాచలం పట్టణంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం, అన్నదాన సత్రం, గోదావరి కరకట్ట మరియు భక్తులు అధికంగా బస చేసే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత తరం గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలతో రూపొందించిన ట్రైబల్ మ్యూజియం వర్షం పడిన రోజు మినహా ప్రతిరోజు సందర్శకులు మ్యూజియంను తిలకిస్తున్నారని అన్నారు. సందర్శకులు భక్తులు ట్రైబల్ మ్యూజియం చరిత్రను పూర్తిస్థాయిలో తెలుసుకొని సందర్శించడానికి మ్యూజియమునకు సంబంధించిన కటౌట్లు మరియు వాటి చరిత్ర బ్యానర్స్ ముఖ్యమైన కూడలల్లో త్వరలో అమరుస్తామని ఆయన అన్నారు.అనంతరం అంబేద్కర్ సెంటర్లోని మహనీయుల విగ్రహాలను సందర్శించి వాటికి ఏమైనా మరమ్మతుల అవసరమైతే చేయించి పెయింటింగ్ వేయించాలని ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, టీఏ శ్రీనివాస్, దేవస్థానం డి ఈ రవీందర్, ఇరిగేషన్ డి ఈ, ఏఈ వెంకటేశ్వర్లు, వీరభద్రం, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు

### వంగవీటి కుల మతాలకు అతీతుడు

- దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాల గుండెల్లో ఉన్నారు.. కురిసెట్టి నాగబాబు నాయుడు... మున్నూరుకాపు మండల అధ్యక్షుడు

**అశ్వారావుపేట జూలై04, ప్రజాజ్యోతి:** వంగవీటి మోహనరంగా కుల మతాలకు అతీతుడని బడుగు బలహీన వర్గాల కోసమే ఆయన నిరంతరం పనిచేశారని, దశాబ్దాలుగా వారి గుండెల్లో కొలువుతీరారని మున్నూరుకాపు మండల అధ్యక్షుడు కురిసెట్టి నాగబాబు నాయుడు అన్నారు. వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా శుక్రవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని అమ్మ సేవాసదనంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.మున్నూరుకాపు సంఘం నాయకులు మాట్లాడుతూ రాజకీయంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న కష్టం ఎక్కడుంటే అక్కడ రంగా ఉండేవారని ఒక నాయకుడు భౌతికంగా దూరమై ఇన్ని సంవత్సరాలు గడిచిన త ర్వాత కూడా స్ఫూర్తిని ఇస్తున్నారంటే ఆయనను ప్రజలు ఎంతలా గుండెల్లో పె ట్టుకున్నారో తెలుస్తుందన్నారు. బడుగు బలహీన రంగాల సంక్షేమమే ధ్యేయంగా ఆయన జీవించారని, భవిష్యత్తులోనూ రంగ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు.



### మండల మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో చిన్నంశెట్టి బజార్ యువకులు అమ్మ సేవాసదనంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ యుఎస్ ప్రకాష్ రావు, సంఘం నాయకులు పసుపులేటి రామస్వామి నాయుడు, బండారు శ్రీనివాసరావు, మద్దాల నాగేశ్వరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, పాశం రామారావు, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్కినేని నరేంద్ర, దండాబత్తుల నరేష్, కట్టా సుబ్బారావు, బండి సురేష్, నరాల శ్రీనివాసరావు, తిర్నాటి సంజయ్, ఉపేంద్ర రావు, కెల్లా సురేష్, తిరుమలశెట్టి అప్పారావు, యువజన నాయకుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి రోశయ్య : పీఓ బి. రాహుల్





**భద్రాచలం ,జూలై 4,ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, కర్షక నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యత, విషయ స్పష్టతతో ఏ పనినైనా నిబద్ధతతో చేసి తెలుగుజాతి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి కీర్తిశేషులైన కొణిజేటి రోశయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం పాటు ఆర్థిక మంత్రిగా పనిచేసి బడ్జెట్ కూర్పులో ఘనపాటిగా పేరుందిన మహా నాయకుడు కొణిజేటి రోశయ్య అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఐటిడిఏ కార్యాలయపు సమావేశ మందిరంలో మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 92 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య 1933వ సంవత్సరం జూలై 4 న గుంటూరు జిల్లా వేమూరు గ్రామంలో ఆదెమ్మ, సుబ్బయ్య దంపతులకు జన్మించారని, గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్ మరియు వాణిజ్య శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశారని, ఆంధ్ర ఉద్యమంతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, 1968 నుండి 1980 సంవత్సరం వరకు శాసనమండలి సభ్యులుగా ఎన్నికయ్యారు. తొలిసారిగా మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో రోడ్లు భవనాలు, రవాణా శాఖ మంత్రిగా పనిచేసి ఆ తర్వాత అనేక ముఖ్యమంత్రుల మంత్రి వర్గాలలో పలు కీలకమైన శాఖలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలిలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఉన్న రోశయ్య 2009 సెప్టెంబర్ 3 నుండి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2011 ఆగస్టు 31న రోశయ్య తమిళ నాడు రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. 2016 ఆగస్టు 30 వరకు తమిళనాడు గవర్నర్ గా తన సేవలు అందించారని, అటువంటి మహానియుడుని స్మరించుకుంటూ మన మందరం పట్టుదలగా పనిచేసి మన ఉద్యోగ ధర్మాన్ని గిరిజన ప్రజల సంక్షేమానికి పాటుపడాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఎస్ ఓ భాస్కరరావు, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, ఏ సి ఎం ఓ రమేష్, ఏపీ ఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ నారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆది నారాయణ, జి సి డి ఓ అలివేలు మంగతాయారు ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసి ఫిట్ సెక్రటరీగా అబ్దుల్ మొగిని నియామకం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 4, (ప్రజా జ్యోతి) :** శుక్రవారం నాడు సత్తుపల్లి కిష్టారం ఓసి లో హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ పరిచయ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు సత్తుపల్లి కిష్టారం ఓ సి ఫిట్ సెక్రటరీగా అబ్దుల్ మొగిని నియమించారు. అందుకు సంబంధించిన ఎంపిక పత్రాన్ని కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, మేనేజర్ రామకృష్ణగారికి అందచేసి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ .భద్రయ్య ,సత్తుపల్లి ఇంచార్జి ఎం డి . అజగర్ ఖాన్, జే వి ఆర్ 2 ఫిట్ సెక్రటరీ వి . శ్రీనివాస్ , ఎం.డి నసీం ఖాన్, మధుర శ్రీనివాస్ ,కొత్తగూడెం ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ వరానంద్, మచ్చ మోహనరావు తో పటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులు వ్యాధులు బారిన పడకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ రాజి



**భద్రాచలం ,జూలై 4,ప్రజాజ్యోతి :** ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు ప్రాణాంతకమైన వ్యాధులు సికిల్ సేల్ అనీమియా, తల సేమియా మరియు ఇతర వ్యాధులు బారిన పడకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి గిరిజన గ్రామాలలో సకాలంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి అన్ని రకాల వ్యాధి నిర్ధారణ టెస్టులు చేయాలని మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ రాజి అన్నారు. శుక్రవారం నాడు మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాల వారీగా గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలకు ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడకుండా చేపట్ట వలసిన కార్యాచరణ పై రాష్ట్రాలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల సేమియా, సికిల్ సెల్ వ్యాధులు వయసు తేడా లేకుండా అందరికీ వాతావరణాన్ని బట్టి సోకుతుందని, ప్రతి గిరిజన గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించి టెస్టింగ్ కి పంపాలని, తల సేమియా, సికిల్ సెల్ వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ అయితే ఆ గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామంలోని అందరికీ రక్త పరీక్షలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలని, ఇంటింటికి సికిల్ సెల్, తల సేమియా వ్యాధులకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గిరిజనులకు సంబంధిత వైద్య సిబ్బంది సూచించాలని అన్నారు. అలాగే గ్రామంలోని చిన్నారులకు, గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గిరిజన గ్రామాలలో ఉన్న పీహెచ్సీలలో సికిల్ సేల్ అనిమీయ మరియు ఇతర టెస్టులకు సంబంధించిన పరికరాలు అవసరం ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సోమవారం వరకు తమకు పంపించాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పరిధిలో ఉన్న పీహెచ్సీలలో డాక్టర్ల కొరత ఉందని, అలాగే గైనకాలజిస్టులు, ఫిజియోథెరపీ మిషన్లు, ఏరియా ఆసుపత్రి మరియు సిఎస్సి లలో స్కానర్, ఆటోమేటిక్ ఎక్సరే, డిజిటల్ సిటీ స్కాన్ మిషన్లతో పాటు పి హెచ్ సి లలో కూడా సరియైన డాక్టర్ లేరని వీలైనంత తొందరగా సమకూర్చాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ డిప్యూటీ సెక్రటరీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , జూలై 4,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మూర్తులకు బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు.కల్యాణంలో పాల్గొన్నజంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## ఆదివాసి సమస్యల కోసం అందుబాటులో అధికారులు

- సోమవారం అశ్వారావుపేట మండలంలో గిరిజన ప్రజావాణీ నిర్వహించనున్న ఐటీడీఏ పీవో బి రాహుల్



**అశ్వారావుపేట, జూలై, 04, ప్రజాజ్యోతి:** మారుమూల అటవీ ప్రాంతంలో నివ సిస్తున్న ఆదివాసి గిరిజన కుటుంబాల సమస్యలపై వారికి అందుబాటులో గిరిజన ప్రజావాణి (దర్బార్) నిర్వహించునున్నట్లు ఐటీడీఏ పీవో బి. రాహుల్ తెలిపారు. శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జులై 07వ తేదీ సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో గిరిజన ప్రజావాణి (దర్బార్) నిర్వహించనున్నామన్నారు సంబం ధిత శాఖల అధికారులు పూర్తి నివేదికలతో ఉదయం 10 గంటలకు సమావేశానికి హాజ రు కావాలన్నారు. దమ్మపేట ములకలపల్లి, అన్నపూరెడ్డిపల్లి, చంద్రుగొండ మండ లాలలో మారుమూల గ్రామాల ఆదివాసి గిరిజన కుటుంబాలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సంబంధిత మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు తమ మండలాల పరిధిలోని ఆదివాసి గిరిజనులకు వివరించి ప్రజావాణికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అంగన్వాడి ..అమ్మఒడి లాంటిది

- వర్షాకాలం చిన్నారుల విషయంలో జాగ్రత్తలు పాటించండి.. ఐసిడిఎస్ సిడిపిఓ ముత్తమ్మ



**అశ్వారావుపేట, జూలై 04, ప్రజాజ్యోతి:** అంగన్వాడి అమ్మ ఒడిలాంటిదని చిన్నారులకు అందించే పౌష్టికాహార విషయంలో నాణ్యత పాటించాలని ఐసిడిఎస్ సిడిపిఓ ముత్తమ్మ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని అటెండర్స్ కాలనీ అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె చిన్నారులకు గర్భిణీలకు అందుతున్న పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సమీపించినందున చిన్నారుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.